# ధర్మసాధని

[బ్రాహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౭.
సంచిక ౩౮.

కాకినాడ:—శనివారము, ఆగస్టు, ౧౦, ౧౯౧౮.

చందా సం॥ రు 3.
విడిసంచిక అ ౧.


ఓమ్.

"సీ॥ పరధర్మ కామార్థవర్జిత కాములై
బుధు లెవ్వాని సేవించి యిష్ట
గతిఁ బొందుచుందు రే కాంక్షించు వారి
కవ్వియ దేవుఁ డిచ్చు నెవ్వాఁడు కరుణ
ముక్తాత్మ లెవ్వని మనసులోని చింతింతు
రానందవార్ధి మగ్నాంతరంగు
లేకాంతు లెవ్వని నేమియుఁ గోరక
భద్రి చరిత్రింపుఁ బొడుచుందు
రామహేతు నాద్యు నవ్యక్తు సర్వాత్ము
యోగగమ్యుఁ బూర్ణు నున్నతాత్ము
బ్రహ్మమును వానిఁ బరుని సత్యేంద్రము
నీశు దూరు సూక్ష్ము నే భజింతు.

క. విశ్వకరు విశ్వదూరుని
విశ్వాత్ముని విశ్వవేద్యు విశ్వు నవిశ్వున్
శాశ్వతు నజు బ్రహ్మ ప్రభు
నీశ్వరునిం బరమపురుషు నే భజియింతున్."

---

## సాంఘికోపాసనము.

రసస్వరూపుఁడగు బ్రహ్మంబు ఈ దినము
రాసంబు సల్పుటకు రమణతో బిలువఁగ
భక్తితో నాలించి భ్రాంతి విడనాడుదము
భావిభాగ్యము నెంచి భావించి యెదలోన
ప్రాణేశు మదినిల్పి ప్రణతులను సల్పుదము
పూర్ణిమా చంద్రుండు పాలుపొంగ నొప్పార
వైశాఖ వెన్నెలను వ్యర్థముగ జేయకను,
తంత్రులను మీటుచును తాళములు వేయుచును,
మద్దెళల మ్రోయించి మధుర గీతంబులతో
మన ప్రాణవిభు గూడి మన మాడి పాడుదము.
అదిగో! మన వల్లభుఁడు అందముగ మనకొరకు
చంద్రబింబమునందు సౌందర్యమున మించి
తరంగారావముల దన ప్రతాపము దెల్పి,
కుముద పుష్పంబుల గోమలత్వము జూపి,
కీటకావళి గూడి కిన్నెరల మీటుచును
మనతోడ నాడుటకు మన మధ్య నున్నాఁడు.
అదిగో! చూడుఁడు మీరు ఆ విశ్వవిభుని,
అందరి కొక్కఁడై యలరారె నేఁడు
ఆలసింపక మనము ఆలింగనము నివ్వ
వేర్వేరుగను మనల వివిధరీతుల జేర్చి
మన రుచుల గనిపెట్టి మనమాట లాలించి
మన చేతులను గల్పి మన కోర్కెలను దీర్చి,
మనము సంతోషింప సతము సంతస మడఁచె,
మనప్రక్క నుండుచు మనమధ్య నాడుచు
మధుర రూపంబుల మోహన విద్యల,
నర్మభాషణముల నృత్యగీతంబుల
నా మోదమును సల్పి నీతిని పురిగొల్పి,
ధైర్యంబు నొసఁగుచు ధర్మంబు చరియింప
దాసత్వమును మాన్పి దేవత్వమును నొసగ,
దయతోడ నున్నాఁడు దారిఁ జూపెడి ప్రభుఁడు,
తడవు సేయక మనము దగ్గఱింతము రండు,
సాంఘికోపాసనము సల్పుదము లెండు.

ఇ. సు. క

# విదేశవస్త్ర బహిష్కారము.

—:-o-:—

(మాడర్న్ రివ్యూ)

భారతీయు లుపయోగార్థమై స్వదేశవస్త్రము, వడుకు నూలుతో దయారు గావించిన వస్త్రములు విరివిగా దయారుచేయుటకై సమస్త ప్రయత్నములు గావించుట పరమావధి; ఇది యెల్లరకు తెలిసిన సత్యము. మన దేశమందు రాట్నములతోను, చేతి మగ్గములతోను, నెంత నెక్కువగా దయారు చేసిన నంత శ్రేయస్కరము. వడుకునూలుతో దయారు చేసిన దుస్తులను ధరించుటకే మా పూర్ణాంగీకారము. ఈ వస్త్రములకే అధిక్యత నిచ్చుచున్నాము. కాని కేవలము వడుకునూలుతో దయారు గావింపబడిన బట్టలు కష్టముమీద దొరకుటయో లేక బజారులో కానరాకుండుటయో తటస్థించుచున్నది. ఇదెంతయు విచారకరము. ప్రతి గృహస్థునికి దనకు గావలసినంత బట్టను నేసుకొనుటకు తగిన వ్యవధి గాని, సామర్థ్యము గాని లేదు.

గాంధిగారు గృహస్థుల కిచ్చిన సలహా:—

(3) మీ దగ్గరనున్న సమస్త విదేశ బట్టలను అగ్నిహోత్రము పాలు చేయుటకు గాని, స్మర్నాకు పంపించుటకు గాని కాంగ్రెస్సు కమిటీకి నిచ్చివేయవలెను.

(౪) యిట్లు చేయుటకు గాను నీకు ధైర్యము లేనియెడల యింటివద్ద నీవు గావించెడు సమస్త మలిన పనులకు విదేశ వస్త్రముల నుపయోగించుచు బయటకు వెళ్లునప్పుడు మాత్రము స్వదేశీ బట్టలను విధిగ ధరింపుము.

ప్రతివానికి తన దగ్గరనున్న విదేశ బట్టలను దగ్ధము గావించుటకు గాని, స్మర్నా మొదలగు దేశముల వా రుపయోగించుటకు గాను పంపించుటకు గాని హక్కు, స్వేచ్ఛ కలదు. అట్టి స్వేచ్ఛను హక్కును నాచరణలో బెట్టవచ్చును. కాని మా కెంతమాత్రము విదేశ వస్త్రదహన మామోదింపము. అది క్రొత్తదైనను పాతదైనను సరే ఉపయోగించుటయే మా ముఖ్యాభిప్రాయము. అట్లు చేయునిష్టములేని వారు కట్టుకొనుట కొక గుడ్డపీలికైన లేక కడు దారిద్ర్యము ననుభవించువారికి దానము చేయుటకే మేము హెచ్చరించుచున్నారము. స్మర్నా మొదలగు దేశములకు గూడ పంపుటకు మా ఒప్పుదల కాదు. ఏ సద్భావముతో గాంధిగా రట్టి సలహా నిచ్చినారో దానిని గాంచి గ్రహించ లేకపోలేదు. యావద్భారతీయులు ఖాధరు బట్టలను దరించుటయం దెంతయో మాకు సంతసము కలదు. అప్పుడే మరింత స్వేచ్ఛగా స్వేచ్ఛగానము చేయగలము. కాని ప్రస్తుతము దేశమందు విదేశబట్టంత విరివిగా స్వదేశబట్ట గానరాదు. ఒక్క రోజులో గావలసిన దెల్ల తయారుచేయుట గూడ దుర్లభమే. విదేశబట్టలను యింటివద్ద మలినపనులు చేయునప్పు డుపయోగించుట కవకాశ మివ్వగా లేనిది ఒకవేళ తగలపెట్టని యెడల విదేశములకు పంపవలెనని నేల నిర్బంధము గావించవలెనో మాకు తెలియకున్నది. మన దేశమందే అనేక మందికి ఏదో యొక బట్ట కావలసి యున్నది. నిక్కవముగా ఒక్క గుడ్డముక్కైనను లేక వీధులపడి తిరిగెడు పిన్నపెద్దలు అనేకమంది కలరు. అట్టిసమయములో విదేశవస్త్రమును దగులపెట్టుటకు బదులుగా, ఇతర దేశములకు పంపించుటకు బదులుగా దారిద్ర్యముచే సర్వకాల సర్వావస్థలందు పీడింపబడు వారి కిచ్చుటయందు ఇహము పరము గూడ కలదు.

ఒకవేళ తమకున్న విదేశబట్టను తగులపెట్టిన తరువాత స్వదేశబట్టను కొనుట కొక కాసైనను లేని వా రనేక మంది గలరు.

మనము తాత్కాలికమగు జయము పొందుట కాసింప గూడదు. అదియే పరమావధిగా నెంచుకొన గూడదు. నిక్కవమగు శాశ్వతమగు జయము క్షణములో చోద్యముగా రానేరదు. ఒకవేళ లభించినను నది జలబుద్బుద ప్రాయము. విదేశవస్త్రమును యింటిదగ్గర; బయటకు వెళ్లేటప్పుడు ఖాధీ ధరించవలెనని నుడువుటలో మంచి అభిప్రాయమే కల్గియుండవచ్చును; అయినను యింటివద్ద ఏ విధమయిన మలిన పనులు చేయనివారు, వీధిలోనికి వచ్చేటప్పుడు ఒక మోస్తరు, యింటివద్ద ధరించుట మరియొక విధమైన బట్టలు కలిగియుండుటకు శక్తిసామర్థ్యములు లేనివారు అనేకమంది కలరు. అట్టివారు ప్రస్తుతపు దుస్తులు చినిగిపోవు వరకు నుపయోగించుకొని అటుపైన స్వదేశ వస్త్రములను మాత్రమె ధరించవలెను. విదేశవస్త్ర బహిష్కారము కేవలము ధైర్యముతో గాక ముప్పాతిక మూడు వంతులు డబ్బుతో గూడుకొన్న విషయము.

పలువురు సహాయ నిరాకరణ వాదులు బయటకు వచ్చునప్పుడే ప్రజల మెప్పు బడయుటకు వడుకునూలు బట్టలను డాంబికముగా ధరించుచు యింటివద్ద మాత్రము విదేశవస్త్రములను, స్తువులను విచ్చలవిడిగా నుపయోగించుచున్నారని తెలియవచ్చి తాము ఉద్దేశింపక పోయినను, ముందుగా యిట్టివి సంభవించునని గ్రహించకపోయినను గాంధిగారి సలహామాత్రము ద్వంద్వనడతకు, వక్రనడతకు, ప్రోత్సాహ మివ్వవచ్చును.

మహా అగ్నిజ్వాలలను జూచి భయపడక ధైర్యము వహించి నిలువగలిగిన పశువులు సూర్యకాంతులు ప్రతిఫలించుటచే ఎర్రవారిన మేఘములను జూచినంతనే భీరుత్వమువహించి, బెదరి నలుదిశల పరుగిడ నారంభించునని ఒక బంగాళీ సామెతకలదు. విదేశవస్త్ర బహిష్కార విషయమై మా కనేక నొప్పి కలుగచేయు అనుభవములు జ్ఞప్తికి వచ్చుచున్నవి. ఒకడు తన విదేశబట్టలను నగ్నిజ్వాలాహుతము గావించినప్పుడు యితరులను గూడ నిర్బంధింప మొదలిడెను. నిర్బంధము హేతువును బురికొల్పి వాదప్రతివాదములకు దావిచ్చెను. ఈ వాదములందు కేవలము వేడిమి తప్ప వెలుతురును జనింపచేయక, మాటల సౌమ్యత లేక నోటియుద్ధమునుండి ముష్టియుద్ధము సంభవించెను. అట్టి సమయములందు పోలీసువారికి నిర్బంధ శాసనములను దక్షణమే ఆచరణలో బెట్టుటకు నవకాశమిచ్చెను. కాని అప్పటికిని ఇప్పటి పరిస్థితులకును

జాల వ్యత్యాసము కలదు. ఇప్పటివలె అప్పుడు అహింసావ్రతము ప్రతి విషయములోను నాచరింపచేయుటకు గాంధివంటి వ్యక్తి లేడు. యీ వ్యత్యాసమే ప్రస్తుత విదేశవస్త్ర బహిష్కార సమస్యను బూర్తిగ వికసింపచేసి, నిర్బంధశాసనములను మనపై ప్రయోగించుట కెంతమాత్రము తావు యివ్వక, పరిపూర్ణ జయము గాంచుననియే తలంతును; ఆశింతును.

ఎట్టి ఉత్కృష్ట సమయములందైనను విదేశవస్త్ర బహిష్కారము తాత్కాలికముగా నవసరమే అయినను అసహాయోద్యమము యొక్క సంహరణ క్రమములోనే జేరును; దానంతటదియే మనకు గావలసిన వస్త్రమంతయు నివ్వలేదు; మనకు వలసినంత బట్ట తయారుచేయుటకు తగిన నిర్మాణ ప్రయత్నములే ముఖ్యముగ గమనింపవలసిన విషయము అని ఎన్నటికి మరువరాదు!

చ. స.

---

# ఏల కాల్చివేయవలెను?

——:o:-:o:——

(మహాత్మా గాంధి గారు.)

విదేశవస్త్ర దహనమును గూర్చి నిందించుచు పలువురు నాకుత్తరములను వ్రాయుచున్నారు. వారు చెప్పిన అభిప్రాయముల నన్నిటిని జాగ్రత్తతో పరిశీలించిన పిమ్మట విదేశ వస్త్రములను ధ్వంసము చేయుట కన్న వేరు మార్గము నాకు కనుపించలేదు. స్మర్నాకు పంపించుట గాని దహనము చేయుట గాని వస్త్రముల నిచ్చువారిమీదనే రాష్ట్రీయ కాంగ్రెసు సంఘము వదలిపెట్టినది. కనుక దహనమే చేయవలెను, అనెడి పద్ధతియే బహిష్కారమునకు మాత్రముగా నుండినయెడల నుండునంత చర్చ యిప్పు డనవసరము. విదేశ వస్త్రమును వెంటనే బహిష్కరించవలసిన అవసరమును గుర్తించిన తీవ్రతమీదనే దహనము యొక్క ఉచితానుచితములు ఆధారపడియుండును. మద్యపానమును సంపూర్ణముగ వదలిపెట్టినవాడు తన సారాయిబుడ్లను, త్రాగు దురభ్యాసమును కలిగియుండిన తన పొరుగువాని కిచ్చుటకు సమ్మతింపని విధముననే, స్వదేశవ్రత దీక్షితుడు మద్యపాన విసర్జితుడు హృదయమునందు పడిన ఆవేదనను పడినయెడల తన విదేశ వస్త్రములను పొరుగున నున్న బీదవాని కీయ సమ్మతింపడు. మద్యపాన మెంత చెడ్డకార్యమో హిందూదేశమున విదేశ వస్త్రధారణ కూడ అంత చెడ్డకార్యమని నా విశ్వాసము. కొన్ని విషయములలో అంతకంటె హీనము కూడ అయి యుండవచ్చును. కడచిన నూట ఏబది సంవత్సరముల నుండియు తన గృహ పరిశ్రమయైన నూలు వడుకుటను ధ్వంసము చేసికొని హిందూదేశము విదేశవస్త్రమును దిగుమతి చేయుచున్నది. హిందూదేశము యొక్క నేత, నూలు వడకు పరిశ్రమలను ధ్వంసము చేయుటకు బుద్ధిపూర్వకముగా పన్నిన పన్నాగములను గూర్చిన చరిత్రయందు రమేశ చంద్రదత్తుగారు పూర్వ మొకప్పుడు మిక్కిలి భాగ్యవంతమై ఐశ్వర్యముతో తులతూగుచుండిన బీహారు రాష్ట్రము నేత పరిశ్రమను చంపివేయుటకు వేసిన కుతంత్రముచే నాశనమైపోయి తినుట కన్నములేని దారిద్ర్యదశకు వచ్చినదని వ్రాసియున్నారు. ఈస్టు ఇండియా కంపెనీవారు యీవిషయమున చేసిన మహాద్రోహము యొక్క గాని, కంపెనీ గుమాస్తాలు పెట్టిన బాధలకు మనవారు భయపడి లొంగిపోయి, చేసిన మహాపాపము యొక్క గాని, మనము లోబడిన ప్రలోభనముల యొక్క గాని తీవ్రతను గాని హృదయముతో గుర్తించుకొంటిమేని మనము సిగ్గుతో తలలు వంచుకొనవలసినదే. మనవారు స్వదేశవ్రతమునందే దీక్షితులై యుంటిరేని, మహోత్కృష్టమగు జాతీయ పరిశ్రమ నాశనమైయుండెడిది కాదు. మన స్త్రీలు తిండిలేక దేహముల నమ్ముకొని బహిరంగములైన రాజబాటలలో బండపనులను చేయవలసిన దుస్థితికి వచ్చియుండరు. మనలో అనేకమంది బీదలు సంవత్సరములో విశేష కాలము చేయుటకు పనిలేక సోమరులుగా నుండవలసిన అగత్య ముండెడిది కాదు. అట్టి చెడ్డ విషయములను జ్ఞప్తికి తెచ్చునవియును, మన దౌర్భాగ్యస్థితికిని, సిగ్గుకరమైన జీవితమునకును, కారణమైన ఆ వస్త్రములు దహనము చేయుటకు మాత్రమే పనికివచ్చునని నేను హృదయపూర్వకముగా విశ్వసించుచున్నాను. వాటిని బీదల కివ్వగూడదు. మనకు హానిసత్వ చిహ్నమని మనము తలంచి విసర్జించినట్టివానిని వారికిచ్చి మేలు చేయుచున్నామని తలంచుటకంటె వారియొక్క హృదయ ఆశయముల యెడలను, జాతీయ విజ్ఞానము నెడలను మన మెక్కువ దృష్టిని పెట్టవలసియున్నారము. హిందూదేశమునందలి బీదలకు మాత్రము మాతృదేశభక్తి యుండు టవసరము గాదా? మన కుండినట్లుగనే ఆత్మగౌరవమును గూర్చియు మర్యాదను గూర్చియు వారికి గూడ యోచన లుండవద్దా? మనలో నెంత దరిద్రులైనను హీనులైనను దేశభక్తి లేక యుండుటను నేను భరింపజాలను. చెడిపోయిన అన్నమును గాని, మనకు తినుటకు పనికిరాని అన్నమును గాని, యితరులకు పెట్టుటకు మన మెంత కష్టపడవలెనో, మనకు పనికిరాని విదేశవస్త్రమును బీదల కిచ్చుట కంత కష్టమును చెంది తీరవలెను. కొంచెము యోచించుకొంటిమేని మనము ధరించు యీ నాజూకు వస్త్రములు బీదలకు పనికిరావనిన సంగతి తెలియగలదు. మన చెమటతో నాని కుళ్లిపోయిన యీటోపీలు గాని పెద్దపెద్ద సిల్కు చీరలు, మజ్లిను గుడ్డలు గాని వారి కేమి యుపయోగము. వానిని ప్రేమతో కొని ధరించువారికి తప్ప నితరులకు వానియం దేమియు విలువలేదు. కరవుచే బాధపడువారి కవి దుస్తులు కానేరవు. వారి కుపయోగపడు వస్తువులు బహు స్వల్పముగా నుండును. కాని పనికిరావను కారణముచే దహనము చేయుమని మాత్రము నేను చెప్పను. మనలో నుండెడు ఉత్కృష్టతను పెంపొందింపగల సద్భావమునే, నా కారణముగా తీసికొందును. చినిగి పీలికలైన జండాకు జరిగే అపకృతికి ఆంగ్లేయు డెందుకు కినియవలెను. అతడా విధముగా చేయవలెనని తలచుట ధర్మమే. నావిశ్వాసము నొక్క క్షణము మరుగుపరచి నేను కోటి రూపాయలు సంపాదించుటలో నష్ట మేమి గలదు? ఆ కారణముచేతనే విదేశవస్త్రమును ధరించుటకు బీదల కీయగూడదు. స్మర్నాకు గాని యితర ప్రాంతములకు గాని మనము విసర్జించిన వానిని పంపజూచుట విసర్జించిన దానిని ఊరికే పోనీయుట యెందులకని చేయు పని కాని అంతకంటె వేరు కాదు. మన దేశములో మనము ధరించుట కున్నంత నీతి అభ్యంతరము ఇతర దేశములకు పంపిన యుండ నేరదు.

[యంగ్ ఇండియా] త. న. శ.

సత్యమేవ జయతే

# ధర్మసాధని

శనివారము, ఆగస్టు ౨౦, ౧౯౨౧.

## బ్రహ్మోపాసన.

బ్రాహ్మసమాజము ఏ యుద్దేశముతో స్థాపింపబడెనో విచారించుట చాల యావశ్యకమగుచున్నది. ఆయుద్దేశము బ్రాహ్మసమాజకుల దృష్టియందె రాను రాను ప్రాధాన్యతను గోల్పోవుచున్నది. కొన్ని బాహ్యాచారములకు, కొన్ని ధర్మ నిబంధనలకు ప్రాముఖ్యత హెచ్చి తుదకు ఆ మూలోద్దేశము విశ్వాసమునందు గాకపోయినను ఆచరణయందు అముఖ్యస్థానము వహించుచున్నది. విగ్రహపూజను విడుచుట, కులభేదమును మానుట, అందరితో కలసి భుజించుట, అతిబాల్య వివాహము సలుపకుండుట మున్నగునవి బ్రాహ్మసమాజికునకు విధాయకములయినవి. వీనిలో దేనికైన విరుద్ధముగ నొకరు జీవించుచున్నట్లు సమాజము మొత్తము మీద గాని, ఏ కొందరు గాని, ఏ యొకరు గాని అభిప్రాయపడినచో, సమాజమో, ఆ కొందరో, ఆ యొక్కరో వారిని బ్రాహ్మసమాజికులు గారని నొక్కి చెప్పుట సామాన్యముగ చూచి అవియె బ్రాహ్మసమాజ ముఖ్యోద్దేశములని జనులు తలంచుచున్నారు. వానిని అనుసరించుట బ్రాహ్మసమాజికునకు ఎంత విధియయినను వానిలో నేదియు బ్రాహ్మసమాజ మూలోద్దేశము యొక్క స్థానము నాక్రమించుకొన జాలదు. అయ్యది విస్మరించి పైన పేర్కొనబడిన కొలది ఆచార వ్యవహారములందు మాత్రము ఎంతటి పట్టుదల చూపువాడైనను బ్రాహ్మసమాజ సభ్యత్వమునకు అర్హుడు కాజాలడనియు, వివిధ విభాగములతో, అనేక విషయములతో గూడిన యావజ్జీవనమునకు గాక ఏ కొన్ని బాహ్య విషయములకో మాత్రము బ్రాహ్మని వర్తనము సంబంధించినటుల నిరూపించుటవలన జీవనముయొక్క అనంత వికాసమునకు ప్రోత్సాహము కలుగజాలదనియు బ్రాహ్మసమాజికులును, తదితరులును గుర్తింపవలసి యున్నది.

గత సంచికయందు మేము తెలిపిన ప్రకారము, బ్రాహ్మసమాజము బ్రహ్మోపాసన కొరకు శ్రీ రాజా రామమోహనరాయలు వారిచే నెలకొల్పబడినటుల పాఠకులు గమనించియుందురు. బ్రహ్మోపాసన తప్ప నింకేద్దియు బ్రాహ్మసమాజోద్దేశముగ రామమోహనులు ప్రకటించియుండలేదు. భిన్నజాతులకు, భిన్నసంప్రదాయములకు చెందిన సర్వమానవులు ఒక్కచో జేరి యుపాసన సలుపుట సాధ్యమని గుర్తించి అందునకు వలసిన ఉపాసనాప్రణాళి యెట్లు జరుగవలయునో నిర్ణయించుచు కొన్ని షరతులను వారు వ్యక్తపరచిరి. వ్యక్త్యుపాసనయె గాక సాంఘికోపాసనను కూడ సర్వమానవులు తమ తమ భేదముల మరచి జరపుకొనుటకు వారు హెచ్చరిక నొసంగిరి. విగ్రహారాధన జాతిభేదాది దురాచారముల విడిచి మత సాంఘిక రాజకీయాది సర్వవిషయములందు శక్తి కొలది అభివృద్ధి గాంచి తోడి దేశములకు ఆదర్శప్రాయులై యున్నను, బాహ్య జీవనమునకు సంబంధించిన యే యాచరణయు బ్రాహ్మసమాజ సభ్యతకు షరతుగా రామమోహనులు నిశ్చయింపలేదు. ఈశ్వర సాక్షాత్కారము పొంది నయవర్తనము గలిగి జ్ఞానాధిక్యత వహించి గౌరవభాజనుడై యున్న యుత్తమ పురుషుడు ఆచార్య పదవియొక్క కార్యభారము నిర్వహింపదగునని. యు, సర్వ ధర్మ సంప్రదాయకుల యందు ఐకమత్యము, భక్తి, త్యాగము, నీతి, ఉదారత పెంపొందించుటకును విశ్వ కర్తయు, విశ్వ భర్తయు నగు సర్వేశ్వరుని ధ్యానము పురిగొల్పుటకును తోడ్పడునవి గాక ఏ యుపాసకులచే నయిన ఉపాస్యములుగా పరిగణింపబడు విగ్రహాదుల యెడ ద్వేషము, నిరసనము, దూషణముతో కూడిన కీర్తనలు, ప్రార్థనలు, ఉపదేశములు ఉపాసనయందు వాడబడగూడదనియు, చెప్పి ఉపాసన సర్వజనోపయోగమునకు యోగ్యముగా నుండునట్లు చేయుటకు వలసిన జాగ్రత్తలను మాత్రము వారు తెలిపిరి. ఈశ్వరభక్తి సర్వజనీనమని గుర్తించిరి గాన, ఈశ్వరోపాసనయందు సర్వజనులును మిళితముచేయుటకు వారు యత్నించిరి. సర్వజనీనమగు ఈశ్వర

భక్తిని అనుభవమునందు కనుగొనిన వారే రామమోహనుని యీ యపూర్వ, అద్భుత ఉద్యమమును నిర్విఘ్నముగ కొనసాగింప గలరు. ఏకమతావలంబకులు ఒకచోట చేరి ఈశ్వరుని భజించుట సులభము, భిన్నమతావలంబకుల పట్ల అది దుర్లభము, అని సామాన్యముగ తలంపబడును. కాని రామమోహనుడు అసాధ్యమని యనుకొనబడునదే సాధించుటకు పూనెను. సర్వమతముల సమన్వయము చేసిన ఘనుడాతడు. సర్వమతములకు ఈశ్వరభక్తి, సమానముగ మూలాధారమై యున్నదని తెలిసికొనిన ధీశాలి యాతడు. కాన సర్వజనామోదమునకు పాత్రమగు ఉపాసనను నెలకొల్పుటకు సాహసించెను. బ్రాహ్మసమాజముయొక్క యుద్దేశము ఈ మహాభక్తిసాధనయె. ఈ యుత్తమోపాసన సంభవమని నమ్మి అందునకు కృషి సలుపు వారెల్లరు బ్రాహ్మసమాజికులు. అట్టివారే ఆ పేరు పెట్టుకొనుటకు అర్హులు.

రామమోహనుడు కోరిన విధమున బ్రహ్మోపాసన దేశమునందు వర్ధిల్లినచో విగ్రహారాధన జాతిభేదాది యే కొన్ని దురాచారములు మాత్రము గాక భరతవర్షమును బానిసజీవనమున పడద్రోసిన సమస్త మత సాంఘిక రాజకీయ దోషములను తుడుమాడుటకు భారతీయులకు శక్తి కలుగగలదు. సర్వస్వాతంత్ర్యము లబడయుటకు వారు ఏ ఒకటి రెండో గాక సర్వవిధములయిన దీక్షలు తీసికొనెదరు. యావత్ప్రపంచ వాసులలో సహితము వారు సౌభ్రాత్రము స్థాపింపగలరు. నేడు అట్టి యుదార బ్రహ్మోపాసన ప్రారంభింపబడిన దినము గాన, ఈశ్వరునకు ధన్యవాదము లర్పింతము.

---

## ఈశ్వర సేవకుడు.

———:-o-:———

కలకత్తా బ్రాహ్మసాధనాశ్రమమునకు ప్రతి నెల మొదటి తేదీని S. D. అను సాంకేతిక అక్షరములతో పదిరూపాయల విరాళము వచ్చుచుండెను. ఆ ధనము నెవరు పంపుచుండిరదియు, ఆ సాంకేతికాక్షరముల యొక్క అర్థమేమియునదియు పండిత శివనాథ శాస్త్రిగారికి తెలియక పోయెను. ఒకానొక దినము న బాబు హేమచంద్ర సర్కారు ఆనందమోహన్ బోసు వద్దకు పోయి మీ S. D. విరాళము నిచ్చువారా యని అడుగగా ఆయన చాల ఆశ్చర్యపడి ఆ సాంకేతిక మేమని యడుగగా "ఈశ్వర సేవకుడు" అను అర్థము వచ్చు లాటిన్ మాటలను చెప్పెనట, తా నతిరహస్యముగా, 'ఈశ్వర సేవకుడు' అను భావముతో జీవింప దలచిన రహస్యము బయటపడినందుకు ఆశ్చర్యపడి "నాగొప్ప రహస్యమును నీవు కనుగొంటివే" యనెనట. ఆయన మరణించిన కొన్ని మాసములకు ఆయన పడక గదిలో బ్రాహ్మసమాజము వారిచే వ్యక్తిగత ఆధ్యాత్మిక జీవితాభివృద్ధి కొరకు నేర్పరుపబడిన సంగత సభయొక్క దీక్షాపత్రము కనబడెను. దానిమీద ఆయన స్వదస్తూరీతో నీమాటలు వ్రాయబడి యుండెను. "ఇతరుల నుండి వేరుగా కనబడునట్లు చేయు ప్రత్యేక లక్షణములు ఈశ్వర సేవకునిలో నుండును. ఆతడు తన జీవితమునుండి శాంతమును, మాధుర్యమును వెలి గ్రక్కుచుండును. ఆతని సాంగత్యము శోభాయమానముగను, శాంతిని గూర్చునదిగను, కష్టములను మరచిపోవునట్లు చేయునదిగను ఉండును." ఇట్టి మహాశయమును రహస్యముగా హృదయమున నిడికొని, జీవితమును గడపి దేశమాతయొక్క ఋణమును దీర్చుకొనిన ఈశ్వర సేవకుడే ఆనందమోహన బోసు.

త. న. శ.

---

## ఆస్తిక సమావేశము.

———:o:———

ఆంధ్రదేశ బ్రాహ్మప్రార్థన సమాజ సభ్యుల సమావేశమును త్వరలో కడియం గ్రామమున జరుపుటకు ఆంధ్ర బ్రాహ్మ మండలి కార్యనిర్వాహక సంఘము తీర్మానించినది. అందునకు సుమారు రు ౫౦౦ కావలయును. ఈ ఖర్చు నంతయు మండలి భరించునట్టి స్థితిలో లేదు. మండలి సభ్యులును, ఇతర అభిమానులును, తమకు తోచిన యే స్వల్ప మొత్తమునైన పంపియు, సమావేశమునకు వచ్చియు ప్రోత్సాహపరుప ప్రార్థితులు.

ఈ క్రింది విరాళములు ఇంతవరకు వాగ్దానము చేయబడినవి.

| | |
|---|---|
| పిఠాపురము ప్రార్థన సమాజము | రు ౫౦-౦-౦ |
| వేమూరి రామకృష్ణరావుగారు | ౨౫-౦-౦ |
| సిద్ధాంత రామస్వామిగారు | ౧౦-౦-౦ |
| తల్లాప్రగడ నరసింహ శర్మగారు | ౫-౦-౦ |
| వి. పి. రాజుగారు | ౫-౦-౦ |
| తల్లాప్రగడ ప్రకాశరాయుడుగారు | ౩-౦-౦ |
| కామరాజు బాపయ్యగారు | ౨-౦-౦ |

వి. పి. రాజు, కార్యదర్శి,
ఆంధ్రబ్రాహ్మమండలి, కాకినాడ.

---

# సమాచారము.

—o0o—

రష్యాలో కరవింకను తగ్గలేదు. ప్లేగు వ్యాధి కూడ ప్రారంభమైనది. ప్రజలు గడ్డితో రొట్టెలు కాల్చుకొని తినుచున్నారు. 1 లక్ష 30 వేల మంది చనిపోయిరి. క్షామబాధ అనుభవించిన ఇతర దేశములందు ముఖ్యముగా భారతీయుల సహాయమును కోరుట లాభకరమని కర్జను ప్రభువుగారు నుడివిరి.

యుద్ధము చేయుచున్న గ్రీసు, టర్కీ దేశములకు యుద్ధ సామగ్రిలను పంపుట యుక్తము కాదని ఒక సభికుడు పార్లమెంటులో చెప్పగా నందేసియు తప్పు లేదని యుద్ధమంత్రి ఛేంబర్లేనుగారు నుడివిరి.

రష్యాలోని కరవు 7 సంవత్సరములు జరిగిన యుద్ధభారపు పర్యవసానమే కాని వేరు కాదని బోల్షివిక్కు నాయకుడైన లెనిన్ ప్రకటించెను.

జర్మనీలో రంగులు తయారుచేయు వారు ఒక సంఘముగా చేరి బ్రిటనులో దొరకని రంగులను అత్యధిక ధరల కమ్ముటకు తీర్మానించు కొనిరి.

సైలీషియా సమస్యను నానారాష్ట్ర సంఘమును తీర్చమని సుప్రీము కౌన్సిలువారు కోరిరి.

లాయిడ్ జార్జిగారేర్పరచిన సంధి షరతులను డివెలరాగారు నిరాకరించి వారి షరతుల వలన ఐర్లాండు జాతీయ ఋణమును పంచుకొనవలెను. నౌకా స్వాతంత్ర్య ముండదు. తనకు వలసినంత సేన సమకూర్చుకొన గూడదు.

ఉత్తర, దక్షిణ ఐర్లాండుల సఖ్యతకొరకు డెయిలు ఈరాన్ సభ ఆగస్టు 16 వ తేదీని డబ్లినులో కూడును. దీని పర్యవసానము కొరకందరును జూచుచున్నారు.

ఆయుధ నిర్ణయమును గూర్చి అమెరికా వారొక సభను చేయబోవు చున్నారు. ఆ సభకు బ్రిటిష్, ఫ్రాన్సు, ఇటలీ, జపాన్, చైనా దేశముల నాహ్వానించిరి.

వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారు ప్రీవీ కౌన్సిలరుగ చేయబడిరి.

గాంధి మహాత్ముడు 16 తేది సాయంకాలము పట్నానుండి కలకత్తాకు వెళ్ళెను. అక్కడనుండి అస్సాముకు బోయెదరు.

అన్ని చోట్లను బక్రీదు పండుగ అల్లరులు లేకుండ జరిగినది. గోవధను మానిరి. మహమ్మదీయులు పెక్కుచోట్ల ఖద్దరు వస్త్రములను ధరించిరి.

యువరాజుగారికి సన్మానము కూడదని లాహోరు మునిసిపాలిటీ తీర్మానించినది.

గోదావరీ ఇన్‌కమ్‌టాక్సు కేసులో తమపై విధింపబడిన నాదాయపు పన్ను చెల్లించ లేనందులకు మహమ్మదు షాను సాహెబుగారికి గోదావరిజిల్లా కలెక్టరుగారు 2 సంవత్సరములు కఠిన ఖైదు వేసిరి. ఆదాయపు పన్ను చెల్లించనందులకు ఖైదు శిక్ష వేయుట యిదే మొదటి సారియట.

రంగూన్‌లో జాతీయ కళాశాల పదిమంది బంగాళీ ప్రొఫెసర్లతో యీ నెల 14 వ తేదీని తెరువబడినది.

అహమ్మదాబాదులోని ఇరువదియొక్క వేలమంది మిల్లు కూలీలు ఏబదినాలుగు వేల రూపాయలను తిలక్ స్వరాజ్యనిధి కొసంగిరి.

తెనాలిలో 14 మంది న్యాయవాదులు తమ వృత్తిని విసర్జించిరి.

ఆంధ్రదేశము నందలి అన్ని జిల్లాలలోను కల్లుపాటలు విశేషముగా బహిష్కరింప బడినవి.

ఇంగ్లండులోని బ్రాడ్‌ఫర్డు మునిసిపల్ వారు విద్యాభ్యాసము చేయు పాఠశాలగా నుపయోగించుటకై ఒక నావను నిర్మించుచున్నారు. ఆ నావలోనే విద్యాలయములును, భోజన వసతి గృహములును ఉండును. ఆ నావ యే దేశము పోవలెనన్నచో ఆ దేశము పోగలదు.

బట్టలపన్ను విషయమై లాంకషైరు వర్తకుల గడబిడ అణగలేదు. హిందూదేశమున శాసనసభ్యులతో సంప్రదించుట కుపయోగించుచున్నారు.

బొంబాయినుండి పూనాకు వాయు వార్తలను నడుపుటకు యేర్పాటులను చేయుచున్నారు.


లండనులో ఈస్టు ఎండు భాగమున పనులు లేనివారు యీ నెల 8 వ తేదీని అల్లరులను చేసిరట. అందువలన 1,000,000 పౌనుల నష్టము కలిగినది.

అమెరికా ప్రభుత్వము వారితో సమావేశములు జరిపి, ఆఫ్ఘను ప్రభుత్వమును గుర్తింపుమని కోరుటకై ఆఫ్ఘను రాయభారులు అమెరికాకు వెళ్ళిరి.

చైనా ప్రభుత్వము నల్లమందు దిగుమతి నిషేధించుటచే యిండియానుండి నల్లమందు యెగుమతి చేయుటకు వీలులేదని పార్లమెంటు సభలో మాంటాగుగారు చెప్పిరి.

———

# Wrist Watches.



రిష్టు వాచీ, లేక, చేతికి ధరించు గడియారము. మంచిరకము ‘సిలెండరు’ వాచీ నిక్కెలు

| | | |
|---|---|---|
| వెండిది 12″ సైజు | రు. | 6-8-0 |
| డిటో 10″ సైజు చిన్నది | | 9-0-0 |
| రాత్రిలు చీకటిలో కన్పించు „రేడియమ్” చేతిగడియారము | రు. | 7-8-0 |
| డిటో లీవరు గడియారము 10 కెంపులు గలది | ,, | 20-0-0 |
| డిటో 15 కెంపులు కల లీవరు రిష్టు వాచీ | ,, | 25-0-0 |

## చలువ జోళ్లు.

——($)——

| | | |
|---|---|---|
| నాలుగు అద్దములు గల మబ్బురంగు జోడు | రు. | 6-8-0 |
| డిటో. రెండవ రకము | ,, | 5-0-0 |
| డిటో. క్లోరోఫిల్ అద్దములు | ,, | 7-0-0 |
| ప్రక్కలను „వల్కనైటు” బిళ్లలును మబ్బురంగు అద్దములును గల „లారెన్సు & మేయో” కంపెనీ వారి “Amulet” | ,, | 7-8-0 |

క్యాటలాగులు పంపబడును.

వలయువారు:—

యం. హెచ్. రావు అండుసన్సు,

కాకినాడ. (అని వ్రాసికోవలెను.)

# కేసరి—రత్నత్రయము.

## లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూల, బహిష్టు కాకుండుట, అకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమ రోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, సూతికా వాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీసమస్త వ్యాధులను కుదుర్చును. 24. డో రు. 5. 12 అవుస్సుల బుడ్డి రు 3-0-0. 6 అవుస్సుల బుడ్డి రు 1-10-0.

## అమృత.

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, విస్ఫోటక, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అవుస్సులు రు. 5. 12అవుస్సులు బుడ్డి రు 3-0-0. 6 అవుస్సుల బుడ్డి రు 1-10-0.

## అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమస్త జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,

ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBAROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

# పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళ సన్నిధి, తంజావూరు.


25. షర్బత్తులు:—ద్రాక్షపండు, వన్నారివేరు, రోజాపువ్వు, అరటిపండు, నిమ్మపండు, దానిమ్మపండు, కిచ్చిలిపండు, బాదం, అనాసపండు, దర్బోజాపండు, సీమ రేగుపండు, తామర పువ్వు, (సుగందపాల) అల్లం మొదలైన మధురమైన ఫలాదుల రసములచే వైద్యశాస్త్రముల ననుసరించి చేయబడిన అపూర్వమైన పానకములు వీటిని బొట్టుబొట్టుగా నుపయోగించిననే చాలును. పైకనిన నొక షర్బత్తులో యేదయిన 5 బొట్లను విడచి ఒక శేరు చల్లని నీళ్లలోగాని, సోడావాటరులో గాని చేర్చినయెడల యేపండు యొక్క రసమునుంచి చేయబడినదో ఆపండుయొక్క వాసనతో కూడిన ఇంపైన పానకమగును. పెద్దబుడ్డిలోనుండి సాధారణముగా బజారులో అమ్మబడు షర్బత్తుల కంటె వెయ్యి భాగములు మేలైనది. ఇది అర ఔన్సు బుడ్డిలో అమ్మబడుచున్నది. 1 బుడ్డి షర్బత్తును 50 శేర్ల నీళ్లతో గాని సోడావాటరుతో గాని చేర్చిన ఆరోగ్యమైన పానకమగును. పై షర్బత్తులలో నేదైనను వెల అర ఔన్సు బుడ్డి 1 కి అణాలు 8. 1 మొదలు 3 సీసాల వరకు వి. పి. ఖర్చు అణాలు 8 ప్రత్యేకము.

### బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక వారము వాడిన తప్పక గుణమిచ్చును. మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని తత్వములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి పి, చార్జి 8 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సుందరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రియమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనే వ్రాసుకొనవలయును.

| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
|---|---|---|
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

దగ్గు, శైత్యము, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు, బెణుకులు, ...లు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.

చక్కని డబీతో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

RAJAHMUNDRY 22 AUG. 21

అమృతాంజనము డిపో,

౧౦౯, ...రోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మదారాసు.

## వైద్యరత్న పండిత డి. గోపాలాచార్యులుగారి

## జీవామృతము.

రక్తమును వృద్ధిజేయును, మేహవాత నొప్పులను బోగొట్టును. అన్నివిధములగు బలహీనములను అణచును. పాండురోగులకు మంచిది. గుండెదడను నివారణజేయును. గర్భకారకములను దరుమును, బాలురకు గర్భిణీలకు నుత్తమము. చనుబాలను వృద్ధిపరచును. మూర్ఛలకు మంచిది. మెదడుకు బలమును గలుగ జేయును. నరములకు శక్తిని హెచ్చించును. విద్యార్థులకు ప్రాణమిత్రము. ప్రాణ శక్తిని హెచ్చించును. క్షయరోగులకు మిగుల మంచిది. కాసరోగులకు అమృతము. గుండికాయకు మిక్కిలి బలము నిచ్చును. ఊపిరి తిత్తులకు అధికబలము జేయును. ఉబ్బసరోగులకు మిగుల హితము.

వెల బుడ్డి 1-కి రు 3—4—0. ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము. క్యాటలాగు ఉచితము.

తంతి విలాసము.
పండిత్ మదరాసు.

ఆయుర్వేదాశ్రమం, 41, ఆచార్పన్ వీధి, జి. టి. మదరాసు.

**Reg. No. M. 1094.**
**The Dharma Sadhani, Cocanada.**

Printed & Published at the Dharma Sadhani Press, Cocanada, by the Editor, K. Hanumanta Rao.

To M. R. Ry. V. P. *Rs.* *As.*

61 Jayanti Gaganna garu B. A., L. T.
H...

INDIA POSTAGE